RNI-TELTEL/2017/72695

7 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :219

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## టీఆర్ఎస్సా?, బీఆర్ఎస్సా?

### మునుగోడు బైపోల్‌లో గులాబీ అభ్యర్థి పార్టీ పేరుపై డైలమా


- రేపే మునుగోడు ఉప ఎన్నికలకు జారీ కానున్న నోటిఫికేషన్
- ఈ నెల 14 దాకా నామినేషన్ల దాఖలుకు అవకాశం
- టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన కేసీఆర్
- పార్టీ పేరు మార్పును గుర్తించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి అందిన ప్రతిపాదన
- 14లోగా ఎన్నికల సంఘం ఆమోదిస్తే బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగనున్న టీఆర్ఎస్ అభ్యర్థి




నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు (ఈ నెల 7న) నోటిఫికేషన్ విడుదల కానుంది. అంతేకాకుండా రేపటి నుంచే నామినేషన్ల దాఖలు మొదలు కానుంది. ఈ నెల 14 దాకా నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఈ ఎన్నికలో తెలంగాణలో అధికార పార్టీ అభ్యర్థి ఏ పార్టీ పేరిట నామినేషన్ దాఖలు చేస్తారన్న విషయంపై డైలమా నెలకొంది. టీఆర్ఎస్

వివరాలు 2లో..

## మునుగోడును నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు స్థానాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎన్నికల కమిషన్ బైపోల్ షెడ్యూల్ ను ప్రకటించడంతో రేపటి నుంచి క్యాంపెయినింగ్ స్పీడప్ చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. మునుగోడు ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకం గా తీసుకున్న కాంగ్రెస్... కీలక నేతలకు మండలాల బాధ్యతలు అప్పజెప్పింది. నారాయణపురం మండల బాధ్యతలను టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తీసుకోగా.. మునుగోడు మండల బాధ్యతలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్కు తీసుకున్నారు. ఇక ప్రతి పోలింగ్ బూత్ లో 25మంది స్థానిక నేతలను గుర్తించి... వారికి పీసీసీ నుంచి ఇద్దరు చొప్పున కేటాయించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణిక్కం ఠాకూర్ మండలాల వారీగా సమీక్షలు కూడా నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు.

## బీఆర్ఎస్‌తో పని చేసేందుకు చాలా పార్టీలు సిద్ధంగా ఉన్నాయి



**నల్లగొండ(శుభ తెలంగాణ):** రాష్టంలో, దేశంలో ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పథకాలను బీజేపీ కాపీ కొడుతోందన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కేంద్రంపై పోరాటం చేసేందుకు కేసీఆర్ కంకణం కట్టుకున్నారని చెప్పారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కేస్తోందని, దర్యాప్తు సంస్థలను కేంద్రం తమ సొంతానికి వాడుకుంటోందని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో

వివరాలు 2లో..

## ఘనంగా దత్తన్న అలయ్ బలయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్.. బలయ్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ జరుగుతోంది. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాల ప్రముఖులను కార్యక్రమానికి ఆహ్వానించారు. సీనియర్ నేత, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 2005 నుంచి ఏటా దసరా సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈఏడాది ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్, మెగా స్టార్ చిరంజీవి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి,

వివరాలు 2లో..

# త్వరలోనే దళిత్ కాంక్లేవ్ నిర్వహిస్తాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను వీసీకే పార్టీ అధినేత, ఎంపీ తిరుమావళవన్‌తో పాటు వివిధ రాష్ట్రాల నాయకులు కలిశారు. సీఎం కేసీఆర్‌కు ఎంపీ తిరుమావళవన్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో దళితుల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా దళితబంధు అమలు చేయాల్సిన అవసరం వుందన్నారు. త్వరలోనే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వున్న దళిత సోదరులతో దళిత్ కాంక్లేవ్ నిర్వహిస్తామని కేసీఆర్ వెల్లడించారు. అనంతరం ఎంపీ తిరుమావళవన్ మాట్లాడుతూ.. తెలంగాణలో దళితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నానని చెప్పారు. దళితుల కోసం ఇన్ని పథకాలు మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న దళితబంధు గొప్ప పథకమని అభినందించారు. సీఎం కేసీఆర్‌ను కలిసిన వారిలో రైతు నాయకులు రాకేశ్ రఫీక్, అక్షయ్ (ఒడిషా), సీనియర్ జర్నలిస్టు వినీత్ నారాయణ (ఢిల్లీ), సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు గుర్నామ్ సింగ్ (హర్యానా), మహారాష్ట్ర రైతు నాయకుడు దశరథ్ సావంత్ తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ నెంబర్ వన్ అవినీతిపరుడు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ తుగ్లక్ నిర్ణయాలు తీసుకుంటున్నారని మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి వివేక్ ప్రెస్ మీట్ లో మాట్లాడారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో ఉండేవారని, అందుకే ఆయన తుగ్లక్?లా ఆలోచిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సచివాలయం కూల్చివేత, బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు వంటి నిర్ణయాలు అందుకు సాక్ష్యమని చెప్పారు. కొత్త

వివరాలు 2లో..

## ఫ్రెంచ్ రచయిత్రికి సాహిత్యంలో నోబెల్




ఫ్రెంచ్ రచయిత్రి అన్నీ ఎర్నాక్స్‌కు ఈ ఏడాది సాహిత్యంలో నోబెల్ దక్కింది. జెండర్, లాంగ్వేజ్, క్లాస్‌కు సంబంధించిన అంశాల్లో ఉన్న విభేదాలపై చాలా స్పష్టమైన రీతిలో ఎర్నాక్స్ అనేక రచనల్లో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సుమారు 30కి పైగా సాహిత్య రచనలు చేశారామె. 1940లో

వివరాలు 2లో..


## హైదరాబాద్‌లో భారీ వర్షం.. చాలా ప్రాంతాల్లో జలమయమైన రోడ్లు!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గురువారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచే వాన మొదలైనా.. మధ్యాహ్నానికి మొత్తం నగరవ్యాప్తంగా విస్తరించింది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, అంబర్ పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లోనూ విస్తారంగా వాన పడింది. గురువారం సాయంత్రానికి కూడా పలు ప్రాంతాల్లో వాన కొనసాగుతూనే ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో చాలా ప్రాంతాల్లో రోడ్లపై

వివరాలు 2లో..


## బీఆర్ఎస్ కు జెండా లేదు... అజెండా లేదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి బీఆర్ఎస్ తో ఎన్నికలకు రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేసీఆర్ కు సవాలు విసిరారు. గురువారం హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మాట్లాడారు. కేసీఆర్ పెట్టిన కొత్త పార్టీ బీఆర్ఎస్ కు జెండా లేదు.. అజెండా లేదు అని విమర్శించారు. అసలు ఏ ఉద్దేశంతో కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ పేరు మీద గెలిచి అధికారంలోకి వచ్చిన కేసీఆర్... ఇవాళ ఏ రకంగా పార్టీ పేరును మారుస్తారంటూ ప్రశ్నించారు. పార్టీ పేరును మార్చుకునే స్వేచ్ఛ ఆయనకు ఉన్నదన్న సంజయ్... పార్టీ పేరును మారుస్తున్నందుకు ఆయనకు ఎంత మాత్రం అధికారంలో ఉండే నైతిక హక్కు లేదని ఫైర్ అయ్యారు. కొడుకును సీఎం చేయడానికే కేసీఆర్ జాతీయ పార్టీ పేరుతో డ్రామాలాడుతున్నారని ఆరోపించారు. గతంలో జాతీయ పార్టీలను తిట్టిన కేసీఆర్... ఇవాళ ఏ మొఖం పెట్టుకొని జాతీయ


వివరాలు 2లో..

## బండీ.. ఉలికిపాటు ఎందుకు ?



గుమ్మడికాయల దొంగెవరంటే.. భుజాలు తడుముకున్న చందంగా ఉన్నది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీరు. కేంద్రంలో నిరంకుశ ప్రభుత్వం పోవాలని, ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని సీఎం కేసీఆర్ టీఆర్ఎస్(బీఆర్ఎస్)ను జాతీయ పార్టీగా మారిస్తే ఆయన విమర్శించడమే ఎజెండాగా నోటికొచ్చినట్టు మాట్లాడారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన అభద్రత భావానికి లోనయ్యారని గుసగుసలు వినిపించాయి. ఓ వైపు బీఆర్ఎస్‌ను స్వాగతిస్తున్నామంటూనే.. మరోవైపు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సంబంధం లేకుండా ఏదేదో మాట్లాడుతూ అయోమయానికి గురయ్యారు. సీఎం కేసీఆర్ బండారం బయటపెడుతుందనే జాతీయ పార్టీ పెట్టారన్న ఆయన.. మోదీ ఎక్కడి నుంచి వచ్చి ప్రధాని అయ్యారో గుర్తు తెచ్చుకోవాలని తెలంగాణవాదులు సూచిస్తున్నారు. దేశాన్ని అధోగతి పాల్జేసిన బీజేపీ నేతలకు సీఎం కేసీఆర్ గురించి మాట్లాడే కనీస అర్హత లేదని వారు మండిపడుతున్నారు. రైతు సంఘాల నాయకులను, జాతీయస్థాయి నేతలను, మేధావులను కించపర్చేలా బండి మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యులంతా అవకాశవాదులేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. దేశంలో బీజేపీ అరాచకాలు భరించలేకనే దేశ, రైతు క్షేమం కోరే నేతలు, పార్టీలు కేసీఆర్‌తో జత కడుతున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు.

## ముగ్గురి ప్రాణాలు బలిగొన్న కలుషితాహారం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తమిళనాడులో విషాదం చోటు చేసుకుంది. తిరుప్పూర్‌లోని ఓ చిల్డ్రన్స్ హోంలో ఫుడ్ పాయిజన్ జరిగింది. కలుషిత ఆహారం తిన్న ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోగా.. 11 మంది తీవ్ర అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలయ్యారు. బుధవారం రాత్రి భోజనంలో బాలురు రసం,

వివరాలు 2లో..

## నేషనల్ హెరాల్డ్ కేసు : విచారణకు హాజరైన టీకాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ లీడర్లు గీతారెడ్డి, గాలి అనిల్‌కుమార్ లు ఎన్ ఫోర్స్‌మెంట్ ఎదుట హాజరయ్యారు. అధికారులు వీరిద్దరినీ విడివిడిగా ప్రశ్నించారు. గీతా రెడ్డిని మూడు గంటల పాటు, గాలి అనిల్?కుమార్ ను

వివరాలు 2లో..

# బీఆర్ఎస్‌తో పని చేసేందుకు చాలా పార్టీలు సిద్ధంగా ఉన్నాయి

-మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ బలహీన పరిస్థితిలో ఉందన్నారు. భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో కలిసి పని చేయడానికి దేశంలోని చాలా పార్టీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. సీపీఎం, సీపీఐ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని మంత్రి జగదీష్ రెడ్డి చెప్పారు. సీపీఎం, సీపీఐ నాయకులతో కలిసి మంత్రి జగదీష్ రెడ్డి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

**గతంలో బీజేపీకి డిపాజిట్ రాలేదు**

మునుగోడు నియోజకర్గంలో బీజేపీ పాచికలు వేసి, గెలవాలని చూస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ ఓటమి కోసమే టీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్నామని చెప్పారు. గతంలో మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీజేపీకి కనీసం డిపాజిట్ కూడా రాలేదన్నారు. మునుగోడులో గతంలో సీపీఐ ప్రాతినిధ్యం వహించిందని చెప్పారు.

**టీఆర్ఎస్ తో కలిసి బీజేపీని ఓడిస్తాం**

మునుగోడు ఉప ఎన్నికపై రాష్ట్ర, దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతోందని సీపీఎం సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు చెప్పారు. టీఆర్ఎస్ తో కలిసి బీజేపీని ఓడిస్తామన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒంటరి చేయడం కోసం కలిసి పని చేస్తామని తెలిపారు. సీపీఎం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

## ముగ్గురి ప్రాణాలు బలిగొన్న కలుషితాహారం

-మొదటి పేజి తరువాయి

అన్నం, లడ్డూ తిన్నారు. భోజనం చేసిన కాసేపటికి కొందరు చిన్నారులు వాంతులు చేసుకున్నారు. గురువారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన అనంతరం వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. కొందరు స్పృహ తప్పి పడిపోవడంతో చిల్డ్రన్ హోం నిర్వాహకులు హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ ముగ్గురు చిన్నారులు చనిపోయారు. మిగిలిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ గురించి తెలుసుకున్న తిరుప్పూర్ జిల్లా కలెక్టర్ వినీత్ హాస్పిటల్?కు వెళ్లి పిల్లలను పరామర్శించారు. చిన్నారులకు అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు చిల్డ్రన్ హోంలో వారు తిన్న ఆహారాన్ని అధికారులు పరీక్షల కోసం పంపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నరు.

## ఘనంగా దత్తన్న అలయ్ బలయ్

-మొదటి పేజి తరువాయి

బీజేపీ నేతలు రాంచందర్ రావు, కపిలవాయి దిలీప్ కుమార్, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, సీపీఐ నేతలు నారాయణ, చాడ వెంకట్ రెడ్డి, రామకృష్ణ, సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా అతిథులకు బండారు విజయలక్ష్మి స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అద్దంపట్టే రీతిలో కళాకారులు ఆట పాటలతో సందడి చేశారు.

## బీఆర్ఎస్ కు జెండా లేదు... అజెండా లేదు

-మొదటి పేజి తరువాయి

పార్టీ అని అంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చెల్లని రూపాయి దేశంలో చెల్లుతుందా అని ప్రశ్నించిన సంజయ్... గేదెకు సున్నమేసినంత మాత్రానా ఆవు కాదు అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అక్రమ సంపాదన గురించి ప్రజలకు అర్థమైందని, ప్రజల దృష్టిని మరల్చడానికే కేసీఆర్ జాతీయ పార్టీ అంటూ నాటకమాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల పాటు కేసీఆర్ కేబినేట్ లో ఒక్క మహిళ కూడా లేరని, కానీ ఇవాళ ఆయన మహిళా సాధికారిత అంటూ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో విమానం కొన్న ఖ్యాతి కేసీఆర్, కేఏ పాల్ కే దక్కిందన్న సంజయ్... త్వరలో ఆ ఇద్దరు నాయకులు కలిసి పని చేస్తారేమో అని ఎద్దేవా చేశారు.

## బీజేపీని ఓడించే శక్తి టీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది..



నల్లగొండ : మునుగోడు ఉప ఎన్నిక దేశ వ్యాప్తంగా చర్చకు తెర లేపిందని సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. దీనికున్న ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీని ఓడించాల్సిన ఆవశ్యకత ప్రగతిశీల శక్తులపై పడిందన్నారు. నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డితో వామపక్షాల సమావేశం ముగిసిన అనంతరం చెరుపల్లి సీతారాములు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బీజేపీని ఓడించగల శక్తి సామర్థ్యాలు ఒక్క టీఆర్ఎస్‌కే ఉందన్నారు. ఈ నేపథ్యంలో మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను బలపరచాలని సీపీఎం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరులో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## యాదాద్రి జిల్లాలో అమల్లోకి ఎన్నికల కోడ్




యాదాద్రి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నిక రిటర్నింగ్ అధికారి వినయ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకు నామినేషన్ పక్రియ ఉంటుందన్నారు. ఏ రాజకీయ పార్టీ నేతలైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే.. వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్లో భాగంగా రేపటి నుంచి 14వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎలక్షన్ గైడ్ లైన్స్ ప్రకారం అన్ని టీమ్ లతో కలిసి కో ఆర్డినేషన్ చేసుకుంటూ పని చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 4 వ తేదీ కంటే ముందు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మునుగోడు ఉప ఎన్నికలో ఓటు వేసే అవకాశం ఉంటుందని వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గంపై అందరి ఫోకస్ ఉంటుందని, అందుకే అదనపు టీమ్ లతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. నామినేషన్ నుంచి ఎన్నిక పూర్తై కౌంటింగ్ వరకూ సీసీ కెమెరాలు, వెబ్ కెమెరాలతో ప్రతిదీ చిత్రీకరిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 2,2700 మంది ఓటర్లు ఉన్నారని, 298 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. రాజకీయ నాయకులు ఉప ఎన్నిక సందర్భంగా రూల్స్ బ్రేక్ చేస్తే.. ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక యాప్ ను తయారు చేశామన్నారు.

## కేసీఆర్ నెంబర్ వన్ అవినీతిపరుడు

-మొదటి పేజి తరువాయి

పార్లమెంట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... రాష్ట్ర సచివాలయ కోసం కేసీఆర్ రూ.1200 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ దేశంలోనే నెంబర్ వన్ అవినీతిపరుడని, సచివాలయ నిర్మాణంలో కూడా ఆయన అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇప్పటివరకు రూ.100 కోట్లు వెచ్చించి సొంత విమానం కొనుగోలు చేయలేదని, కానీ కేసీఆర్ కు సొంత విమానం కొనుక్కునేంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని వివేక్ ప్రశ్నించారు. మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే బీఆర్ఎస్ అంటూ కేసీఆర్ డ్రామాలాడుతున్నారని ఫైర్ అయ్యారు. అవినీతి సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేయాలని కేసీఆర్ చూస్తున్నారన్న వివేక్... కానీ కేసీఆర్ మోసం ప్రజలకు అర్థమైందని చెప్పారు. జాతీయ రాజకీయాల పేరుతో స్కామ్ ల నుంచి తప్పించుకోవాలని కేసీఆర్ మాస్టర్ ప్లాన్ వేశారని ఆరోపించారు. కానీ తమ వద్ద కేసీఆర్ అవినీతికి సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని, కేసీఆర్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. మునుగోడులో రోజురోజుకి బీజేపీలోకి వలసలు పెరిగిపోతున్నాయని, అది చూసి కేసీఆర్ తట్టుకోలేకపోతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి 15 సీట్లు కూడా రావని వివేక్ వెంకటస్వామి అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు : విచారణకు హాజరైన టీకాంగ్రెస్ నేతలు

-మొదటి పేజి తరువాయి

ఐదు గంటలపాటు విచారించారు. యంగ్ ఇండియా లిమిటెడ్ విరాళాలకు సంబంధించిన వివరాలపై అధికారులు ఆరా తీశారు. విరాళాలకు సంబంధించి ఈడీ నోటీసుల నేపథ్యంలో విచారణకు హాజరైనట్లు గీతా రెడ్డి చెప్పారు. ఈ రోజుతోనే తన విచారణ ముగిసిందని, మళ్లీ రావాలని అధికారులు పిలవలేదని అన్నారు. అధికారులు విరాళాలకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగినట్లు గీతారెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఈడీ అధికారులకు పూర్తిగా సహకరించినట్లు గాలి అనిల్ కుమార్ చెప్పారు. పలు పత్రాలపై సంతకాలు తీసుకున్న అధికారులు మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పారని అన్నారు. యంగ్ ఇండియా కంపెనీకి తాను రూ. 20 లక్షలు విరాళం ఇచ్చినట్లు అనిల్ కూమార్ తెలిపారు. యంగ్ ఇండియాకు విరాళాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మొత్తం ఐదుగురు తెలంగాణ కాంగ్రెస్ లీడర్లుకు నోటీసులు పంపింది. అందులో గీతారెడ్డి, షబ్బీర్ అలీ, గాలి అనిల్ కుమార్, అంజన్ కూమార్ యాదవ్, సుదర్శన్ రెడ్డిలు ఉన్నారు. ఈ నెల 3న మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఈడీ విచారణకు హాజరుకాగా.. తాజాగా గీతారెడ్డి, అనిల్ కుమార్ ను అధికారులు ప్రశ్నించారు. కాగా ఇప్పటికే ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలను ఈడీ అధికారులు దాదాపు 50 గంటలకుపైగా ప్రశ్నించారు.

## టీఆర్ఎస్సా?, బీఆర్ఎస్సా?

-మొదటి పేజి తరువాయి

పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారుస్తూ సీఎం కేసీఆర్ బుధవారం కీలక ప్రకటన చేశారు. పార్టీ సర్వసభ్య సమావేశం ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించగా...అదే విషయాన్ని కేసీఆర్ ప్రకటించారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చినా... పేరు మార్పిడిని గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపితేనే బీఆర్ఎస్ పేరు వాడకలోకి వస్తుంది. అప్పటిదాకా టీఆర్ఎస్ పేరునే గులాబీ నేతలు కొనసాగించాల్సి ఉంటుంది. అయితే బుధవారం నాటి టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం తీర్మానం కాపీని ఆ పార్టీ కీలక నేత వినోద్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం ఉదయమే కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. తమ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా గుర్తించాలంటూ కేసీఆర్ రాసిన లేఖను కూడా ఆయన ఎన్నికల సంఘానికి అందజేశారు. ఈ అభ్యర్థనను కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటిలోగా ఆమోదిస్తుందన్నది తెలియరాలేదు. ఒక వేళ ఈ నెల 14లోగా ఎన్నికల సంఘం ఈ అభ్యర్థనకు ఆమోదం తెలిపితే... మనుగోడు బరిలో టీఆర్ఎస్ అభ్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ నెల 14 వరకు కూడా ఎన్నికల సంఘం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపకుంటే... పార్టీ పేరు మార్చుకున్నా కూడా టీఆర్ఎస్ అభ్యర్థిగానే అధికార పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

-మొదటి పేజి తరువాయి

నీళ్లు చేరాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేసింది. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి. వాన కొనసాగుతూనే ఉండటంతో ట్రాఫిక్ కు తీవ్రంగా ఇబ్బంది ఎదురైంది. వాహనదారులు ట్రాఫిక్ లో చిక్కుకుని ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా కూడా అక్కడక్కడా విస్తారంగా వానలు పడుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరో రెండు మూడు రోజులు కూడా వానలు కొనసాగుతాయని వెల్లడించింది.

**వికారాబాద్ అతిభారీ వర్షాలు**

హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న వికారాబాద్ జిల్లా పరిధిలో గురువారం అతి భారీ వర్షాలు కురిశాయి. ఎడతెరపి లేని వానతో వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. పరిగి - మహబూబ్ నగర్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరికొన్ని చోట్ల కూడా రహదారులపై నీళ్లు ప్రవహిస్తుండటంతో పోలీసులు ఆయా గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు.

## ఫ్రెంచ్ రచయిత్రికి సాహిత్యంలో నోబెల్

-మొదటి పేజి తరువాయి

ఆమె నార్మాండీలోని యెవటోట్‌లో జన్మించారు. చాలా సుదీర్ఘ కాలం నుంచి ఎర్నాక్స్ రచనలు చేస్తున్నారు. రచన అంటే ఓ రాజకీయ చర్య అని, సామాజిక అసమానతలపై దృష్టి పెట్టడమే అని ఆమె అన్నారు. సమాజ రచనలపై భాషను ఆమె ఓ కత్తిలా వాడుతున్నట్లు నోబెల్ కమిటీ తెలిపింది. సమాజ రుగ్మతలను రూపుమాపేందుకు ఆమె ఈ ఎత్తుగడతో రచనలు చేస్తున్నట్లు కమిటీ అభిప్రాయపడింది. రచనలను ఓ విముక్తి శక్తిగా భావిస్తోంది అన్నీ ఎర్నాక్స్. ఆమె ఎక్కడా కాంప్రమైజ్ కాదని, చాలా సరళమైన భాషలో రచనలు ఉంటాయని కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. ఎల్ ఆకుపేషన్ అన్న రచనలో రొమాంటిక్ లవ్ గురించి ఆమె విశ్లేషణ అద్భుతంగా ఉన్నట్లు కమిటీ అభిప్రాయపడింది.

## దేశ ఆర్థిక పురోగతిలో చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర కీలకం




దేశ ఆర్థిక పురోగతి లో చార్టెడ్ అకౌంటెంట్ ల పాత్ర చాలా కీలకమైందని కేంద్ర సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కిషన్ రెడ్డి హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుండి చాలా మంది విద్యార్థులు చార్టెడ్ అకౌంట్స్ రంగంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచడం లో చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఏపీ నుంచి సీఏ పరీక్ష లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గ్రాడ్యుయేషన్ పట్టాలను అందచేశారు.

## అలయ్ బలాయితో సామాజిక బంధాలు బలోపేతం



**న్యూఢిల్లీ:** 'అలయ్ బలాయి'తో మనుషుల మధ్య బంధాలు బలోపేతమవుతాయని పీఎం మోడీ అన్నారు. దసరా పండుగ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హైదరాబాద్ లో నిర్వహించిన అలయి బలాయి కార్యక్రమంపై మోడీ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన దత్తాత్రేయకు లేఖ రాశారు. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పూట అన్ని సామాజిక వర్గాల ప్రజలను ఏకం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమని మోడీ లేఖలో పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పండుగలను జరుపుకునే సాంప్రదాయం భారత్ లో ఉందన్న మోడీ... తెలంగాణ సంస్కృతిలో అలయి బలాయి ఒకటి కావడం విశేషం అన్నారు. అలయి బలాయి కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకునేలా ఉన్నాయని ప్రధాని కొనియాడారు. ఇప్పటికే దత్తాత్రేయ ఎన్నో ఏళ్లుగా అలయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, భవిష్యత్ లో కూడా ఈ ఆచారాన్ని కొనసాగించాలని సూచించారు. ఐదు సూత్రాల మిషన్‌కు అలయ్ బలాయి కార్యక్రమం దోహదపడనుందని, 2047 వరకు దేశం మరింత అభివృద్ధి చెందుతుందని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మూడు కుటుంబాలకు దాత నాయిని వెంకటేశ్వర్లు సహాయం.



గూడూరు మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన మూడు కుటుంబాలకు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడేంకి చెందిన ఇద్దరు బేతం.నాగయ్య, (మాజీ కుల పెద్దమనిషి), జక్కుల.ఎల్లమ్మ ,మరియు గుండెగా గ్రామానికి చెందిన కందిక.చిన్న ఉప్పలయ్య మృతి చెందడం జరిగింది. ముగ్గురి కుటుంబాలకు రిటైర్డ్ టీచర్ నాయిని.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాల మాహనాడు కుల సంఘం కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున మూడు కుటుంబాలకు కింటన్నర బియ్యం నాయిని.వెంకటేశ్వర్లు అందజేయడం చేయడం జరిగింది.పేదవారికి సహాయ సహకారాలు చేసే విషయంలో ఎప్పుడూ నేను ముందు ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని నాయిని.వెంకటేశ్వర్లు అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి ఆర్థిక సహాయంతో పాటు కరోనా సమయంలో కూడా ఎన్నో కుటుంబాలకు బియ్యం కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న నాయిని వెంకటేశ్వర్లు ను గ్రామస్థులుఅందరూ అభినందించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో చీదురు.వెంకన్న నాగేల్లి.పెద్ద. వెంకన్న , బత్తుల. వెంకన్న, గుండమల్ల.మల్ల సామి, ఓస. రమేష్, నీలం,సతీష్, తొగరి ఎల్లయ్య, నీలం. వెంకన్న సింగూడాల.వీరస్వామి,పూల. వెంకన్న. తొగరు. సారయ్య, నాగేల్లి,చిన్న.వెంకన్న,కురింద. కళ్యాణ్, చదువాల. చిన్ను తదితరులు పాల్గొన్నారు..

# తొర్రూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జమ్మి పూజ పాల్గొన్న భక్తులు ఘనంగా ఆలయాల్లో జమ్మి పూజలు



డివిజన్ కేంద్రంలో విజయ దశమి పర్వదిన సందర్భంగా ఆలయాల్లో జమ్మి పూజలు నిర్వహించారు. ముందుగా గడిలో మధ్యాహ్నం దసరా ప్రారంభమై స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం నుండి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కంటే పాలెం రోడ్డు వద్దకు విచ్చేసి జమ్మి పూజలు చేశారు.పట్టణంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం,స్థానిక హరిహర క్షేత్రం (అయ్యప్ప) నూతన ఆలయంలో,మురళీ కృష్ణ మందిరంలో జమ్మిపూజను ప్రత్యేక పూజలు, స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో జమ్మిపూజను నిర్వహించి ఆశీస్సులను భక్తులకు అందజేశారు ఆయా కార్యక్రమా ల్లో భక్తులు ప్రజలు పాల్గొన్నారు. ఈ పూజను సగులు ఓలేటి యాదగిరి ఆచార్యులు శ్రీకాంత్ ఆచార్యులు మధు శర్మ లు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు జమ్మి ఆకును అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయదశమి రోజున జమ్మి పూజలు చేయడం వలన విజయాలు చేకూరుతాయని ఇతిహాసం ప్రకారం పాండవులు కురుక్షేత్ర రణరంగంలో పాల్గొనే ముందు జమ్మి వృక్షం దగ్గర ఆయుధ పూజ నిర్వహించి ఆ యుద్ధంలో పాల్గొని విజయం సాధించారని తెలిపారు.

# ఎన్ బిబిజెఆర్పిస్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం



నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య (ఎన్ బిబిజెఆర్పిస్) సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన తూర్పాటి భిక్షం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బేడ(బుడగ)జంగం కులస్థుల ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ పట్టణ కేంద్రం సాయి నగర్ లోని స్థానిక కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తూర్పాటి భిక్షం మాట్లాడుతూ..నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు ఆదేశాల మేరకు కులభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ బిబిజెఆర్పిస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుటి రామరాజు,సిరిగిరి లక్ష్మణ్, సిమెంట్ కిన్నెర వెంకన్న, ఎన్.వెంకన్న,బి.బాబురావు, పి.సమ్మయ్య, జీ.మోహన్, కే.లక్ష్మణ్,ఎన్.పరీష,ఎన్. జంపా,కే.వంశీ, పి.నాగార్జున,ఎన్.సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆకాంక్ష ట్రస్ట్ ఆధ్వర్యం లో విజయ దశమి పండుగ వేడుకలు.....

## శ్రీ శృంగేరి శంకర మఠం,నల్లకుంట లో 45 మంది ముత్తైదువులకు తాంబూలం.......

(శుభ తెలంగాణ/నల్లకుంట) శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో విజయ దశమి సందర్భంగా శ్రీ శృంగేరి శంకర మఠం,నల్లకుంట లో 45 మంది ముత్తైదువులకు తాంబూలం తో పాటుగా పసుపు,కుంకుమ,గాజులు ఇతర అలంకరణ సామగ్రీని కుమారి వేణు గీతిక అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా విశేష పర్వ దినాల్లో పిల్లలకు అలంకరణ,సామగ్రి,ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమములో ప్రగతి,వేణు గీతిక ,స్వీటీ,హైమవతి,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు



# మతోన్మాదం అంటేనే శ్రామిక ప్రజానీకంపై ఎక్కుపెట్టిన దాడి.

- మతం పేరుతో జరిపే రెచ్చగొట్టే చర్యలు ఉగ్రవాదంలో భాగమే సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటి సభ్యులు షేక్ షావలి.
- రాపర్తి ధర్మన్న ప్రథమ వర్దంతి సందర్భంగా నిర్వహించిన జేమ్స్ సంతాపసభ



ఉగ్రవాద చర్యలలో భాగమే మతం పేరుతో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటి సభ్యులు మరియు ఐ.ఎఫ్.టి.యు.(ఇఫ్టూ)జాతీయ కార్యదర్శి షేక్ షావలి స్పష్టం చేశారు. హిందు, ముస్లిం, క్రిష్టియన్ తదితర మతాల పేరుతో జరిపే దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, లౌకిక శక్తులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ప్రజల మధ్య సఖ్యతకు, శాంతి, సుస్థిరతలకు పాటుపడాలని షేక్ షావలి విజ్ఞాప్తి చేశారు. సెప్టెంబర్-6, 2022, గురువారంరోజు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కాప్రా మండల్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగరులోగల ఎస్సీ దళిత సంక్షేమ భవనంలో అక్టోబర్-6, 2021న, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ బ్రెయిన్ స్ట్రోకుకు గురై మరణించిన రాపర్తి ధర్మన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా హిందూ మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటి కార్యదర్శి మరియు ఇఫ్టూ జాతీయ అధ్యక్షులు సెప్టెంబర్-7, 2022 న గుండెపోటుకు గురై చనిపోయిన కె.జేమ్స్ సంతాప సభ జరిగింది. ఇఫ్టూ హైద్రాబాద్ జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభకు షేక్ షావలితోపాటు సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి జాతీయ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్, సంపంగి పద్మ, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ(విముక్తి)) రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ రాపర్తి ధర్మన్న సతీమణి రాపర్తి లక్ష్మీ, కూమార్తే స్వరూప, మనుమరాలు శాన్వి, మనవడు శ్రీజన్, తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఎం.పుణ్యవతి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి మీసాల రాము, సావిత్రి బాయి పూలే మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు అల్లూరి సావిత్రి, ఇఫ్టూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సన్న, ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిమి ప్రసాద్, పివైఎల్ కర్నూలు జిల్లా నాయకులు కె.చిన్ని(బంగారప్ప)ప్రసాద్, ఏపిఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతూరి అంజినేయులు, కమిటి సభ్యులు కర్రోళ్ళ బాలు, పెయింటర్ నర్సింగన్న, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు ఎం.డి.పాషామియా, కార్యదర్శి టి.కాలేషా, ఉపాధ్యక్షులు ఎం.డి. యూసూఫ్ ఖాద్రీ, గూడూరు సర్పంచ్ మందా కొమురయ్య, ధర్మన్న మేనల్లుళ్ళు లొంక అయిలన్న, కొమురయ్య, తెలంగాణ వికలాంగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మబ్బు బాలు, బీసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దున్నపోతుల వడ్డెర నర్సన్న, తదితరులు హాజరై ప్రసంగించారు.భూమి, భుక్తి, పీడితవర్గాల విముక్తికోసం నిరంతరం శ్రమించిన విప్లవ యోదులు కామ్రేడ్ కె.జేమ్స్, రాపర్తి ధర్మన్నలని కొనియాడారు. పార్టిశ్రేణులకు, విప్లవ అభిమానులకు, ప్రజా ఉద్యమాలకు జేమ్స్, దర్మన్నల మరణం తీరనిలోటు అని అన్నారు. వీరి ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళాలని సభికులను ఉద్దేశించి వక్తలు పిలుపునిచ్చారు. గోదావరిలోయ ప్రతిఘటన నిర్మాత, అమరుడు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి చూపిన దారిలో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాదనలో అసువులు బాసిన జేమ్స్, ధర్మన్న కన్న కలలను నెరవేరుస్తామని ప్రతినభూనారు. కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ, రెండు తెలుగు రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్ అనుసరిస్తున్న అన్ని రకాల అప్రజాస్వామిక, అమానుష, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు.నరేంద్రమోదీ, అమిత్ షాల నాయకత్వంలో మతతత్వ రాజకీయాలు దేశంలో పెరిగిపోయాయని అన్నారు. బిజేపి, ఆర్ఎస్ఎస్, వి.హెచ్.పి, భజరంగ్ దళ్, హిందూ వాహిని తదితర కాషాయ సంఘ్ పరివార్ శక్తులు ప్రజలమధ్య భావోద్వేగ భరితమైన, విద్వేషపూరితమైన రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని గుర్తు చేశారు. చాలమంది హిందూ రాజ్యం అంటే? హిందువుల ప్రయోజనాల కొరకు అనుకుంటున్నారని, కాని ఒక నిరంకుశ హిందు రాజ్య నిర్మాణానికి ఉపయోగపడే కుట్ర పూరితమైన విధానం అని అన్నారు.అది ముస్లింలతోపాటు హిందువులను కూడా అణిచివేస్తుందని అన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని, లౌకికవాదాన్ని, స్వేచ్ఛ స్వతంత్రాలను హరించివేసే ఒక రాజకీయ చర్యలో బాగంగా జరుగుతున్న ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థ మూలాలను దెబ్బతీసి, మనువాద సంస్కృతిని నెలకొల్పె లక్ష్యంతో రెచ్చిపోతున్నారని గుర్తు చేశారు. హిందు మతోన్మాద ఫాసిస్టులు అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడికి, దేశీయ కార్పోరేట్ల యొక్క అవధులు లేని దోపిడీకి ముస్లీంలనేగాక అత్యధికులైన హిందూవులను కూడా బలిచేస్తుందని తెలియజేశారు. దళారి పాలకవర్గాలపై ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తి, మౌళిక సమస్యల నుండి పక్కకు మళ్ళించడంతోపాటు శ్రామిక ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తుందని అన్నారు. హిందూ ఆధిపత్యం అమలు జరిగితే ముస్లింల ఉద్యోగాలను, ఇతర అవకాశాలను దెబ్బతీస్తే హిందూవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతారనే అపోహను పెంచి, పోషిస్తున్నారని గుర్తు చేశారు. నిజానికి ముస్లిం, ఇతర మైనారిటిలు ఎక్కువ అవకాశాలను దక్కించుకుంటే గనుక హిందుత్వ శక్తులు చేస్తున్న ప్రచారం నిజమేనని ఒప్పుకోవాలి.కాని జనాభా శాతానికి తగ్గట్టుగా ముస్లింలు ఉద్యోగ, విద్య, సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైన పౌర, ప్రజాస్వామిక హక్కుల కొరకు ఉద్యమిస్తున్న శక్తులు సంఘటితం కావాలని కోరారు. హిందూ రాజ్యంవైపుగా పడుతున్న ప్రతి అడుగు శ్రామిక ప్రజానీకం మీద ఎక్కుపెట్టిన దాడిలో భాగం అని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు వెంటనే ఐక్య కార్యచరణకు పూనుకొని, హిందూ రాజ్య భావన, హిందువుల ప్రయోజనాలకోసమే అన్న తప్పుడు అభిప్రాయాలను ఎండగట్టి, ఆ భావన నుండి తొందరగా బైటపడగలిగితేనే దేశభద్రతకు, ఐక్యతకు, భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టుకోవడం ద్వారా దేశానికి అంతా క్షేమంగా ఉంటుందనే చైతన్నాన్ని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉద్యమ శక్తులపై ఉన్నదని తెలియజేశారు. అంతకు ముందు జేమ్స్, ధర్మన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి, సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం సభాధ్యక్షులు బడిగే వెంకటేష్ సభ ముందు కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.మతం ఎవరింట్లో వారు, వారి మనసులలో పెట్టుకోవాలని, భహిరంగంగా ప్రకటించరాదని, మతం వ్యక్తిగతమైనదని పాలకులు ప్రకటించాలని,రాజకీయాల కార్యక్రమాలకు, ప్రభుత్వానికి, రాజ్యానికి మత కార్యక్రమాలను నిషేదించాలని,ప్రతి పౌరుడు తమకు ఇష్టం వచ్చిన మతాన్ని నమ్మే హక్కును వ్యక్తిగత హక్కుగా పరిగణిస్తునే, ఏ మతాన్ని నమ్మనివారు కూడా ఉంటారనే విషయాన్ని గమనంలోకి తీసుకుని పరస్పరం గౌరవభావంతో దేశఐక్యత, రక్షణకు కట్టుబడాలని పాలకులు స్పష్టంగా ప్రకటిస్తునే దాని అమలులో ఉంచెందుకు తగిన చర్యలు చెపట్టాలని,మతం పేరుతో దేశంలో రాజ్యాంగ స్పూర్తిని కాలరాచేలా వ్యవహరిస్తూ, మెజారిటీ పేదవర్గాల ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం అడుతున్న మతోన్మాద సంస్థలను నిషేదించాలని డిమాండ్ చేస్తూ ప్రవేశ పెట్టిన తదితరర తీర్మానాలను సభికులు హర్షాధ్వనుల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. సభలో అరుణోదయ కళాకారులు ఐశ్వర్య, ఎడ్ల రాజు ఆలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతాల వివరాలు, ఏటీఎం నెంబర్లులు చెప్పవద్దని తెలిపారు.
అనుమానిత ఫోన్ కాల్స్, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పై అనుమానం వస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్లు సామాన్యులు, వ్యాపారులకు వివిధ రకాల ఆశ చూపిస్తున్నారని, ఆర్థిక లావాదేవీలపై కన్నేసి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్లో వచ్చే అనుమానస్పద లింకులను తెరవద్దని తెలిపారు. లాటరీలు తగిలాయని, బ్యాంకు ఖాతాలు అప్డేట్ చేస్తున్నామని, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఓటీపీలు చెప్పాలని, తక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నామని చెప్పి ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల బారిన పడితే సత్వరమే ఫిర్యాదు చేయాలని, 1930, డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గంద్రాతి సతీష్, సైబర్ క్రైమ్ సిబ్బంది రాజేంద్ర చారి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

## - రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త





టిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జాతీయ పార్టీని ప్రకటించిన సందర్భంగా వారి ప్రకటనకు మద్దతుగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు అది పెద్ద పండగ రోజు అయినటువంటి దసరా (విజయదశమి) వేళ ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ పార్టీని ప్రకటించడం దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన రోజుగా అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రము కోసం 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సకల జనులను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ బిడ్డ ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు.నేడు దేశంలో బీజేపీ అధికారంలో అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని, దేశంలో 28 రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం అని,తెలంగాణ లో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్ర స్థానంలో ఉందని వారు అన్నారు.తెలంగాణ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా ఉన్నాయి అని,తెలంగాణ పథకాలు దేశంలో అమలు కావాలంటే బిఆరెఎస్ తోనే సాధ్యమని,అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు,సీనియర్ నాయకులు కెసిఆర్ పక్షాన ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు,దేశ ప్రజానీకం కెసిఆర్ కి అండగా ఉండి కుల,మత రాజకీయాలు చేసే పార్టీలను చరమగీతం పాడాలని అది కేవలం బిఅర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. గతంలో ఉద్యమ సమయంలో టీఆరెఎస్ పార్టీనీ చులకన చేసి మాట్లాడిన వారు నేడు బిఅర్ఎస్ ను చులకన చేస్తున్నారని ప్రజల అభిమానం,ఆదరణ కెసిఆర్ వైపే ఉందని భారత దేశానికి కెసిఆర్ లాంటి నాయకుల అవసరం ఉందని అన్నారు.

## జననేత డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలు.

- జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, బొల్లికొండ. మధు



గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ.మధు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు డాక్టర్ మురళి. నాయక్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నిత్యం సేవచేస్తూ ప్రతి ఒక్కరికి సాయం చేసే మహెూన్నతన నాయకుడు మురళి నాయక్ అని గూడూరు మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ.మధు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల.నరేష్ రెడ్డి,మండల నాయకులు పూజారి శంకర్,గోపాగాని మహేందర్,గడిల రమేష్,మేజర్ గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు హెచ్చు.శివ,పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ,గుండెగ గ్రామ అధ్యక్షుడు బోజు,బ్రహ్మణ పల్లి గ్రామ అధ్యక్షుడు మెరుగు మధు, సీతానగరం గ్రామ అధ్యక్షుడు మారం కిషన్ రెడ్డి,బొల్లెపల్లి గ్రామ అధ్యక్షుడు ఎరా గట్టుమల్లు,పెరుమల్ల శివ కృష్ణ,ఎరా పెద్ద గట్టయ్య,రంగా రెడ్డి,బుర్ర లింగయ్య, సంతోష్,కాలే.కుమారస్వామి,సోమా.నర్సయ్య,బుర్ర.రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందివేత

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు




యాచారం మండల పరిధిలోని తాటిపర్తి గ్రామపంచాయతీకి అనుసంధానమైన గొల్లగూడ గ్రామానికి చెందిన చిన్నారులు ఎర్రగుంట చెరువులో పడి నలుగురు చిన్నారులు చనిపోయిన విషయం తెలుసుకొని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 10000 పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొవాలని పకృతి విపత్తు కింద వచ్చే మూడు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ధార దశరథ, దార రాజు,దార వెంకటేష్, దార రామనాధం, పెరుమాండ్ల శివ,చిలుకల బుగ్గరాములు,దార జైపాల్ తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన

### పెద్దగోల్కొండ బిఆర్ఎస్ నాయకులు



శంషాబాద్ మండల పరిధిలో ని పెద్దగోల్కొండ గ్రామాని కి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు కే. చంద్రా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,జడ్పిటిసి నీరటి తన్వీరాజ్,ఎం.పీ.పి జయమ్మ శ్రీనివాస్,మండల బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షుడు అనేగౌని శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోహన్ రావు,మాంచర్ల యాదయ్య, గడ్డమీది ఈశ్వరయ్య, పాండురంగారెడ్డి,బాబు కిరణ్, శ్రీశైలం,శ్రీనివాస్,పాల్వాయి సంతోష్,రాజేందర్ తదితరులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



- మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి



చైతన్య పురి రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు చైతన్య పురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.గురువారం మంత్రి శ్రీనివాస్ యాదవ్ జన్మదినంను పురస్కరించుకుని చైతన్య పురి డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,101కొబ్బరికాయలు కొట్టి, అనంతరం ఆదర్శ బాలర అనాథ ఆశ్రమం లో కేక్ కట్ చేసి, బుక్స్,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విఠల్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి శ్రీనివాస్ యాదవ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస సినియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ తులసీదాస్, పవన్,గట్టు శ్రీనివాస్ వార్డ్ మెంబర్ విజయ రంగ, పోచి రెడ్డి ,తిరుమల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

## బస్టాండ్ ని పునర్నిర్మించి ఆర్టీసీ వారికి అందించిన మల్ రెడ్డి సోదరులు

హయత్ నగర్ డివిజన్లోని తొర్రూర్ క్రాస్ రోడ్ దగ్గర మల్ రెడ్డి సోదరులు బస్టాండ్ ని పునర్నిర్మించి ఆర్టీసీ వారికి మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి అయిన కీర్తిశేషులు మల్ రెడ్డి బాల్ రెడ్డి స్మారకార్థం 2007 సంవత్సరంలో హయత్ నగర్ డివిజన్లోని తొర్రూర్ క్రాస్ రోడ్ దగ్గర బస్ స్టాప్ నిర్మించడం జరిగిందని తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల బస్టాండ్ ప్రజలకు ఉపయోగం లేకుండా ఉన్నదని సరైన వసతులు కల్పించాలని హయత్ నగర్ ఆర్టీసీ డిపో-1 మేనేజర్ రఘు కోరామని తెలిపారు. వెంటనే అందుకు అయ్యే ఖర్చును మేమే పెట్టుకుంటామని తమ సోదరులు ముందుకు వచ్చి ఆర్టీసీ బస్టాండ్ ని పునర్నిర్మించి ప్రజలకు అందజేశామని తెలిపారు. మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ బస్టాండ్ లో ఎలాంటి వసతులు కావాలన్నా తమ సోదరులు పార్టీలకతీతంగా అందిస్తామని తెలిపారు. హయత్ నగర్ డిపో-1 మేనేజర్ రఘు మల్ రెడ్డి సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటనపై దేవరకొండలో సంబరాలు



తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు టిఆర్ఎస్ పార్టీని భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారి ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఇకనుండి భారత్ రాష్ట్ర సమితిగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్ వేదికగా ప్రకటించడంతో.. అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఆ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక భూమిక పోషిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. గల్లి నుండి ఢిల్లీ దాకా అన్ని స్థాయిల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు రమావత్ హిమవంత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షుడు TVN రెడ్డి,వైస్ చైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, గాజుల రాజేష్,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ,నేనావత్ శ్రీను,తౌఫిక్ ఖాద్రీ,పొట్ట మధు,వాస వెంకటేశ్వర్లు,వాజిద్ పాషా,సత్తార్,లింగం,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



ఈరోజు ఇల్లందు మండల కేంద్రంలో కొమరారం, సూదిమల్ల, బోడు మండలాలుగా ప్రకటించాలని జరిగిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన

తెలంగాణ జన సమితి ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ భద్రు నాయక్ గారు ఈ కార్యక్రమం లో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య గారు, సిపిఎం పార్టీ నాయకులు నబి గారు, తెలంగాణ జన సమితి గోపగాని శంకర్ రావు,కాంగ్రెస్ పార్టీ INTUC జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకట నారాయణ గారు,తెలుగుదేశం పార్టీ నాయకులు రాంబాబు, చాందావత్ రమేష్, వైయస్సార్ తెలంగాణ పార్టీ రాములు గారు, నూనవత్ చంటి తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి (దసరా) ఉత్సవాలు

- డివిజన్ ప్రజలకు విజయదశమి(దసరా) శుభాకాంక్షలు
- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



విజయానికి ప్రతికగా నిర్వహించే విజయదశమి (దసరా) పురస్కరించుకొని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి డివిజన్ లోని ద్వారకమై నగర్,భూలక్ష్మి నగర్,పలు కాలనీ లో ఏర్పాటు చేసినా విజయదశమి (దసరా) ఉత్సవాలో పాల్గొన్నారు. చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భంగా పాండవులు వనమాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు సందర్భమున జమ్మి ఆకుల పూజ చేయడం ఆనవాయితీ అని జమ్మి వృక్షానికి వేద పండితుల సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తారు . జ్ఞానమాత ఆయన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండుగ జరుపుకుంటారు.ఈ సందర్భంగా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని విజయాలు కలగాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలపడం జరిగింది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు

తుర్గంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకల తొర్రూర్ క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి,వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్,తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్,నారని కవిత శేఖర్ గౌడ్,మేతరి అనురాధ దర్శన్,కరాడి శ్రీలత అనిల్ బారి సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com